పొగాకు ఉత్పత్తుల పట్టివేత

భీమదేవరపల్లి, మార్చి 27 : నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ హెచ్చరించారు. గురువారం కొత్తకొండ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా, పొగాకు నిషేధిత ఉత్పత్తులతో ఉన్న ఆటోను ఆపి తనిఖీ చేశారు. కొత్తకొండ గ్రామానికి చెందిన మహ్మద్ హుస్సేన్ బాబా కొప్పూర్ గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ వద్ద పొగాకు ఉత్పత్తులు కొనుగోలు చేశాడు. వాటిని కొత్తకొండలో ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుందామని ప్లాన్ చేశాడు. కానీ అంతలోనే సమాచారం అందుకున్న పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆటోను సీజ్ చేసి, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మోటర్లు తొలగించాలి

పరకాల, మార్చి 27 : చెరువు ఆయకట్టు పొలాలు పొట్ట దశలో ఉండగా కొంత మంది చెరువు నుంచి విద్యుత్ మోటర్లతో నీటిని తరలిస్తున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మోటర్లను తొలగించాలని మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరుతూ ఆర్డీవో నారాయణకు వినతిపత్రం అందించారు. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కంజెరువు ఆయకట్టులో రైతులు వరి సాగు చేస్తున్నారు. కాగా, వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది చెరువులో విద్యుత్ మోటర్లు పెట్టి నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు పొలాలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని, అధికారులు తక్షణమే మోటర్లను తొలగించాలన్నారు.

29న భద్రకాళీ అమ్మ వారి ఓడి బియ్యం వేలం

వరంగల్, మార్చి 27 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ అమ్మ వారికి భక్తులు సమర్పించిన ఓడి బియ్యాన్ని బహిరంగ వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో శేషుభారతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనునే వారు రూ.5వేల ధరావత్తు సొమ్మును డీడీ రూపంలో చెల్లించాలన్నారు. సుమారు 20క్వింటాళ్ల ఓడి బియ్యం బహిరంగ వేలం నిర్వహిస్తారని తెలిపారు.

6న ఉమ్మడి జిల్లాస్థాయి చెస్ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-19 చదరంగం ఎంపిక పోటీలను హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు జనవరి 1, 2006 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఇందులో గెలుపొందిన బాలుర నుంచి నలుగురు, బాలికలు నుంచి నలుగురు మే నెలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డు తెచ్చుకోవాలని, మరిన్ని వివరాలకు 90595 22986 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

కలెక్టర్ ప్రావీణ్య

రెడ్‌క్రాస్‌లో నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

నయీంనగర్, మార్చి 27 : రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు ప్రావీణ్య అన్నారు. గురువారం రెడ్‌క్రాస్ భవనంలో సొసైటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ విజయ్‌చందర్‌తో కలిసి ఆమె హాజరై రెడ్‌క్రాస్ ఆదాయ వ్యయాలను సమీక్షించి పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. రక్తదానమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆవరణలో నిర్మిస్తున్న అదనపు భవనాన్ని పరిశీలించారు. సభ్యులు వెంకటనారాయణ, పాపిరెడ్డి, ఈవీ శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్, శేషుమాధవ్, శ్రీనివాస్, సుధాకర్, సంధ్యారాణి, జయశ్రీ, రమణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

ఆర్ శ్రీనివాస్, మధుకర్‌రావు, పీ శ్రీనివాస్

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : హనుమకొండ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్‌లోని కెమిస్ట్ భవనంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రేణికింది శ్రీనివాస్, కార్యదర్శిగా మోత్కూరి మధుకర్‌రావు, కోశాధికారిగా పాకాల శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా తోట శివాజీ, ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా వెంకట్ రాఘవరెడ్డి, హోల్‌సేల్ వింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మయ్య, రిటైల్ వింగ్ ప్రెసిడెంట్‌గా అన్నం అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ 2025-2028 నూతన కార్యవర్గాన్ని ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పింగిళి కాలేజీలో ముగిసిన జాతీయ సదస్సు

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 'ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టైనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగిసింది. ముఖ్య అతిథిగా కేయూ భౌతికశాస్త్రం ఆచార్యులు, అకుట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. శక్తి వనరులను ఆదా చేసే బ్యాటరీలు, మైక్రో చిప్స్, పవర్ సేవింగ్ ఏసీలు, బుల్లెట్ ట్రైన్స్ లాంటి ఆవిష్కరణలకు మెటీరియల్ సైన్స్ దోహద పడిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో-కన్వీనర్ కవిత, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ సురేశ్‌బాబు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ అరుణ, అధ్యాపకులు హెప్సిబా, ప్రవీణ్‌కుమార్, సుజాత, మధు, యుగంధర్, సారంగపాణి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నడికూడ, మార్చి 27 : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు నడికూడ మండలానికి కేటాయించామని ఏవో పోరిక జైసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టా పాసు పుస్తకాలు కలిగిన మహిళా రైతులకు మాత్రమే 50 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇస్తామని, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, ట్రాక్టర్‌కు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలో డ్రోన్, నియోజకవర్గ పరిధిలో పవర్ టిల్లర్, ట్రాక్టర్, బండ్ ఫార్మర్, పవర్ విండర్, బ్రష్ కట్టర్, స్ట్రా బేలర్ కావాల్సిన మహిళా రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫొటో, ట్రాక్టర్‌కు సంబంధించిన యంత్ర పరికరాల రిజిస్ట్రేషన్ పేపర్‌తో వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈ నెల 29వ తేదీలోగా అందజేయాలని తెలిపారు.

వీరభద్రుని హుండీ ఆదాయం రూ. 7లక్షలు

భీమదేవరపల్లి, మార్చి 27 : మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి అనిల్, ఈవో కిషన్‌రావు పర్యవేక్షణలో హుండీ లెక్కించగా రూ.7,66,429 ఆదాయం సమకూరింది.

మంత్రి వర్గంలో బీసీలకు అవకాశం కల్పించాలి

సుబేదారి, మార్చి 27 : త్వరలో చేపట్టబోయే రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో ముగ్గురు బీసీలకు మంత్రి పదవులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముగ్గురు బీసీలకు మంత్రి పదవులు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. రెండ్లకు రెండు, బీసీల్లో ఒకరికి మంత్రి పదవి వస్తుందని లీకులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రశ్నించారు.

నేడు విద్యుత్ అంతరాయం

హసన్‌పర్తి, మార్చి 27 : మండలంలోని ఎల్లాపూర్ సబ్‌స్టేషన్‌లో అదనంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేస్తున్నందున వ్యవసాయ బావులకు శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీఏ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

90 శాతం మాఫీని వినియోగించుకోవాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 27 : ఆస్తి పన్ను వన్‌టైం సెటిల్‌మెంట్‌లో భాగంగా అపరాధ రుసుముపై 90 శాతం మాఫీ అవకాశాన్ని బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 31వ తేదీలోగా పెండింగ్ ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని సూచించారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, బల్దియా మీ సేవ కేంద్రాలు లేదా బల్దియా యాప్ ద్వారా ఆస్తి పన్నులు చెల్లించి రాయితీ పొందాలన్నారు.

రోడ్డు పక్కన మృతదేహం గుర్తింపు

ఐనవోలు, మార్చి 27 : ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పక్కన ఒకరు మృతిచెందాడు. స్థానికులు, ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జాతీయ రహదారి పున్నేల్ క్రాస్ సమీపంలో ఏకశిల స్కూల్‌కు దగ్గరలో రోడ్డు పక్కను మృతదేహం పడి ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై సిమెంట్ రంగు ప్యాంట్, లేత నీలి, మెరూన్ రంగు ఫుల్‌హాండ్స్ షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712685244, 8712685030 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

మడికొండ, మార్చి 27 : మడికొండ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. భూతగాదాల్లో తలదూర్చొద్దని సూచించారు. ఎస్సై రాజ్‌కుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

రజినీకుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

హసన్‌పర్తి, మార్చి 27 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ తల్లి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి బైరాన్‌పల్లిలో సారమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు విక్టర్‌బాబు, శంకర్, నరేశ్, శ్యాం పాల్గొన్నారు.

25 రెట్ల జరిమానా రద్దు చేయాలి

మేయర్‌ను కలిసిన ట్రై సిటీస్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

వరంగల్, మార్చి 27 : సెల్ఫ్ అసెస్‌మెంట్‌లో ఇచ్చిన తప్పుడు సమాచారంతో అపార్ట్‌మెంట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఆస్తి పన్నులపై 25 రెట్ల పెనాల్టీ విధించారని, దాన్ని రద్దు చేయాలని ట్రైసిటీస్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మేయర్ సుధారాణిని కోరారు. గురువారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. అపార్ట్‌మెంట్ బిల్డర్ ఇచ్చిన తప్పుడు సమాచారం వల్ల ప్లాట్ల యజమానులు జరిమానా భరించాల్సి వస్తోందని వివరించారు. పెనాల్టీ చెల్లించకుంటే రెగ్యులర్ పన్ను తీసుకోవడం లేదన్నారు. పెనాల్టీను రద్దు చేసి రెగ్యులర్ పన్నులు తీసుకోనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పెనాల్టీల రద్దుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి, ప్రతినిధులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోడ్నాల నరేందర్, మారినేని వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

కేడీసీలో ఉగాది వేడుకలు

ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేడీసీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు, వృక్షశాస్త్ర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రాజారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థులు మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ సంప్రదాయ వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ రజినీలత, స్టాఫ్ సెక్రటరీ రవికుమార్, తెలుగు విభాగం అధిపతి లెంక సత్యనారాయణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి కోమల, అధ్యాపకులు సమత, సాయిలు, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కవి సమ్మేళనం..

హనుమకొండలోని శ్రీరాజరాజ నరేంద్రాంధ్ర భాషా నిలయం, జాతీయ సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వావసు నూతన తెలుగు సంవత్సరాదిని ఆహ్వానిస్తూ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. భాషా నిలయం అధ్యక్షుడు న్యాలకొండ భాస్కరరావు అధ్యక్షత వహించిన కవి సమ్మేళనంలో ప్రధాన కార్యదర్శి కుందావజల కృష్ణమూర్తి, జాతీయ సాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి తాడిచర్ల రవి, ఉపాధ్యక్షులు గన్నోజు ప్రసాద్ కవితలు చదివి ఆహూతులను అలరింపజేశారు.

చర్లపల్లి మీదుగా పలు రైళ్ల దారి మళ్లింపు

కాజీపేట, మార్చి 27 : కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే పలు రైళ్లను చర్లపల్లి మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల కారణంగా ఏప్రిల్, మే నెలలో రైళ్లను చర్లపల్లి, మౌలాలి బైపాస్ లైన్, అమ్మినగూడ మీదుగా దారి మళ్లించినట్లు చెప్పారు. కాజీపేట- హడప్సర్-కాజీపేట మధ్య నడిచే 17014/17013 హడప్సర్ ఎక్స్‌ప్రెస్ రైలును ఏప్రిల్‌లో 24, 25 తేదీల్లో, సంభల్‌పూర్-నాందేడ్- సంబల్‌పూర్ మధ్య నడిచే 20809/20810 సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 25, 26వ తేదీల్లో, విశాఖపట్నం- నాందేడ్- విశాఖపట్నం మధ్య నడిచే 20511/20812 నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 26, 27వ తేదీల్లో, షిర్డీ -విశాఖపట్నం- షిర్డీ మధ్య నడిచే 18503/18504 సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 24, 25వ తేదీల్లో, వాస్కోడగామ- జసిద్ధి జంక్షన్- వాస్కోడగామ మధ్య నడిచే 17321/17322 వాస్కోడగామ ఎక్స్‌ప్రెస్‌ను మే 9, 12న, మచిలీపట్నం-షిర్డీ- మచిలీపట్నం మధ్య నడిచే 17208/17207 షిర్డీ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 22, 23న, కాకినాడ-షిర్డీ- కాకినాడ మధ్య నడిచే కాకినాడ-షిర్డీ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 23, 24న, విశాఖపట్నం-ఎల్‌టీటీ ముంబాయి- విశాఖపట్నం మధ్య నడిచే 18519/18520 ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 22, 24న రాకపోకల్లో సికింద్రాబాద్ మీదుగా కాకుండా చర్లపల్లి మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు గమనించాలని కోరారు.

దర్గాలో పాలకవర్గ సమావేశం

హనుమకొండ, మార్చి 27 : తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన 24వ సర్వసభ్య సమావేశంలో అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్‌రావు పాల్గొన్నారు. ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్, డీసీసీబీల పని తీరు, పురోగతి, ఐటీ రంగం, నెట్‌వర్క్, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవేర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్క్యులర్ల అమలు, వ్యవసాయ రుణాలు, రైతు రుణ మాఫీపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డైరక్టర్లు, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, అడ్డి భోజారెడ్డి, మామిల్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, దొండపాటి వెంకటేశ్వరరావు, కుంట రమేశ్‌రెడ్డి, ప్రొఫెషనల్ డైరెక్టర్లు శ్రీనివాసులు, మోహనయ్య, నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్, టెస్కాబ్ సీజీఎం జ్యోతి, జీఎంలు సురేఖ, సుజాత, లత పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని

'నర్చరింగ్ నైబర్ హుడ్' చాలెంజ్‌లో చోటు

వరంగల్, మార్చి 27: నర్చరింగ్ నైబర్ హుడ్ చాలెంజ్ ఫేజ్-2లో నగరానికి చోటు దక్కడం హర్షణీయమని మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ డబ్ల్యూఆర్ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షించి సూచనలు చేశారు. ఫేజ్-1లో పార్కులను ఏర్పాటు చేయగా, ప్రతిభను పరిగణలోకి తీసుకుని ఫేజ్-2లో వరంగల్ ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.

నిట్‌లో ప్రొఫెసర్ రమణారావు స్మారకోపన్యాసం

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : నిట్ మెటలార్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం (ఎంఎమ్ఈడీ) ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఏవీ రమణారావు స్మారక ఉపన్యాసం, బంగారు పతక ప్రదానోత్సవం గురువారం నిర్వహించారు. బంగారు పతకాన్ని బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థిని హర్షితకు అందజేశారు. నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి ప్రధాన అతిథిగా ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు.

రాజీవ్ యువ వికాసం' పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : 'రాజీవ్ యువ వికాసం' పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ/ఈడబ్ల్యూఎస్ యువత దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాపల్లి బాలరాజు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు https://tgobmmsnew.cgg.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సంబంధిత ఆన్‌లైన్ దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలు జతచేసి ఎంపీడీవో, మున్సిపాలిటీ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఎస్ఎల్ టీఏ ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

పోచమ్మమైదాన్, మార్చి 27 : ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టీఏ) ద్వారా సన్మానించనున్న ఉత్తమ ఉపాధ్యాయులను నిర్వాహకులు ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన 32 మందిని సత్కరించనున్నట్లు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల్లో ఆరుగురు ఉండగా, వారిలో కాశెట్టి రాజన్న(ములుగు), అన్నపూర్ణ (జయశంకర్ భూపాలపల్లి), ఎం.సునీతారాణి(హనుమకొండ), ఎరబాటి లక్ష్మీనారాయణ(వరంగల్), గుమ్మడి లక్ష్మీనారాయణ(మహబూబాబాద్), కె.నర్సింహారెడ్డి(జనగామ), తెలుగులో 9 మంది ఉండగా, వారిలో గుంటి విష్ణుమూర్తి, ఎస్.లత, వంగ వంశీకృష్ణ, ఎస్.మురళి, ఎ.రామకృష్ణ, పి.అరుణ, దాట్ల పద్మ, పి.రవీందర్, ఎస్.ఉదయశ్రీ ఉన్నారు. హిందీలో 8 మంది ఉండగా, వారిలో జి.భానుప్రసాద్, బోడ వినోద, జి.స్వర్ణలత, కె.పద్మజ, డి.రమాదేవి, జి.వెంకటేశ్వర్లు, పి.రాజు, బి.వీరభద్రయ్య, ఆంగ్లంలో 9 మంది ఉండగా, వారిలో కె.శ్రీనివాసరెడ్డి, కె.సంపత్, కె.రవికుమార్, టి.నరేందర్, ఆర్.శ్రీధర్, ఎస్.మమత, బి.అనిత, బి.సత్యనారాయణ, టీవీరావు ఉన్నారని ఆయన వివరించారు. వీరికి హనుమకొండలోని షిర్డీ సాయిబాబా మందిరం హాలులో 28న సాయంత్రం 5.30 గంటలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST OF DOCUMENTS

★I, **PITTA RAJU S/o VENKATAIAH,** H.No. 31-3-1212, Parimila Colony, Hanumakonda City & Dist-506370. T.G., Have Lost my Original Link Documents. While traveling from My Residency Parimila Colony to KUC 'X' Road, Hanumakonda. **1) Sale Deed No. 5075 of 2015, 2) GPA. Doc.No. 10134 of 2017, 3) Sale deed No. 25236 of 2018, SRO, Warangal (R.O).** If anybody found Please inform me. **Cell: 9849630305.**
NTW-6577

PLOT FOR SALE

★**వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి** దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మామను కొట్టిన కోడలుకు మూడేళ్ల జైలు

శాయంపేట, మార్చి 27 : భూమి విషయంలో మామను కొట్టిన కోడలుకు పరకాల కోర్టు న్యాయమూర్తి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ గురువారం తెలిపారు. శాయంపేట మండలం గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన పోతు లత తన మామ రాములతో గొడవపడి కొట్టినట్లు తెలిపారు. 2019లో శాయంపేట స్టేషన్‌లో లతపై కేసు నమోదైనట్లు చెప్పారు. విచారణ జరిపిన పోలీసులు పరకాల కోర్టుకు చార్జిషీట్ ఫైల్ చేసి పంపించారు. పరకాల మెజిస్ట్రేట్ శాలినీ లింగం సాక్షులను విచారించి పోతు లతకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

యువకుడికి సంవత్సరం జైలు..

ఆత్మకూరు : అజాగ్రత్తగా బైక్ నడిపి ఒకరి మృతికి కారుకుడైన యువకుడికి జైలు శిక్ష విధించినట్లు పరకాల మెజిస్ట్రేట్ శాలినీ లింగం గురువారం తెలిపారు. ఆత్మకూరు మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన నామాల రాజేశ్ నీరుకుళ్ల గ్రామం నుంచి బైక్‌ను అజాగ్రత్తగా రాంగ్ సైడ్ నడుపుతూ నడుచుకుంటూ వస్తున్న అర్వం ఇస్తారీని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ఆత్మకూరు పోలీసులు చార్జిషీట్ ఫైల్ చేసి, పరకాల కోర్టుకు పంపించారు. జడ్జి సాక్షులను విచారించి, బైక్ నడిపిన రాజేశ్‌కు సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా విధించారు. కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించి నిందితుడికి శిక్ష పడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస ప్రసాద్‌ను పరకాల ఏసీపీ సతీశ్‌బాబు, సీఐ సంతోశ్, ఎస్సై తిరుపతి అభినందించారు.

అర్హులైన అర్చకులందరినీ రెగ్యులర్ చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గంగు ఉపేంద్రశర్మ తదితరులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 27 : 2017 జీవో విడుదలైన నాటికి ఉన్న అర్చక ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ వినతిపత్రం అందజేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంల